వేమనపల్లి :వృద్ధురాలిని పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్తున్న సిబ్బంది

హాజీపూర్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

కోటపల్లి : లక్ష్మీపూర్ గ్రామంలో..

తాండూర్ : పోలింగ్ కేంద్రం వద్ద పర్యవేక్షిస్తున్న సీఐ కుమారస్వామి

కన్నెపల్లి : భీమిని మండలం చిన్న తిమ్మాపూర్ నుంచి ఓటు వేసేందుకు వాగుదాటి నడిచి వస్తున్న ఓటర్లు

బెల్లంపల్లి : బజార్ ఏరియాలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్

చెన్నూర్ రూరల్ : దుగ్నెపల్లిలో బారులు తీరిన ఓటర్లు

భీమారం : ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధులు

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

మంచిర్యాలటౌన్, మే 13: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. మంచిర్యాల పట్టణంలో 88 కేంద్రాలను ఏర్పాటుచేశారు. కార్మెల్ హైస్కూల్‌లోని కేంద్రంలో ఎమ్మెల్యే కే ప్రేంసాగర్‌రావు, ఆయన సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ఓటు వేశారు. హిందీ హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఆయన సతీమణి రాజకుమారి, బీఆర్ఎస్ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, ఆయన సతీమణి ఉదయశ్రీ, జడ్పీ బాలుర పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి, ఆయన సతీమణి హేమానళిని ఓటు వేశారు.

సాధారణ పౌరుడిలా క్యూ లైన్‌లో కలెక్టర్..

సీసీసీ నస్పూర్, మే 13: నస్పూర్ మున్సిపాలిటీలో 4 గంటల వరకు 49శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 25వార్డుల్లో 69,500 మంది ఓటర్లు ఉన్నారు. సంఘమల్లయ్యపల్లెలోని ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ కొద్దిసేపు ఆలస్యంగా జరిగింది. కేంద్రాలను మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ సందర్శించారు. సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐలు రవికుమార్, జితేందర్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ బదావత్ సంతోష్ సాధారణ పౌరుడిలా క్యూలైన్‌లో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకోవడంపై పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

దండేపల్లి మండలంలో..

దండేపల్లి, మే 13: మండలంలోని 5 రూట్లు, 49 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మామిడిపెల్లి, నెల్కివెంకటాపూర్ పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సందర్శించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్‌రావు సందర్శించారు.

హాజీపూర్ మండలంలో..

హాజీపూర్, మే 13 : మండలంలోని నంనూర్, కర్నమామిడి, సబ్బెపల్లి పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో అరగంట పోలింగ్ అలస్యంగా మొదలైయింది. ఎస్ఐ సురేశ్ కుమార్ బందోబస్తును నిర్వహించారు. ఐజా ఇంజినీరింగ్ కళాశాలలో ఈవీఎంల భద్రపరిచే ప్రక్రియను మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ పరిశీలించారు.

లక్షెట్టిపేట మండలంలో..

లక్షెట్టిపేట, మే 13 : మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలో ఈవీఎం మిషన్ రెండు గంటల పాటు మొరాయించింది. మండలంలో మొత్తం 42547మంది ఓటర్లకు గాను 28389మంది (66.72శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారని తహసీల్దార్ రాఘవేంద్రరావు తెలిపాడు. బందోబస్తును లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ చంద్రకుమార్ పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బాల్కసుమన్

చెన్నూర్ రూరల్, మే 13: చెన్నూర్ మండలంలో కిష్టంపేటలోని పోలింగ్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సందర్శించారు. సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

భీమారంలో ఓటర్ స్లిప్‌లు అందక ఇబ్బందులు..

భీమారం, మే 13 : భీమారంతో పాటు వివిధ గ్రామాల్లో బీఎల్వోలు సరిగా ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. మండల కేంద్రంలో 63.75 శాతం పోలింగ్ నమోదైంది. సరైన ధ్రువీకరణ పత్రాలు లేక పోవడంతో వెనక్కి పంపించారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల అవతల ప్రచారం చేయాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకులు నిబంధనలు ఉల్లంఘించారు.

సమస్యాత్మక కేంద్రాల్లో భారీ బందోబస్తు..

జైపూర్, మే 13: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన శివ్వారం, నర్వ, ఇందారంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. సీసీ కెమెరాలతో పాటు, వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్‌ను పరిశీలించినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, శ్రీరాంపూర్ సీఐ మోహన్, అధికారులు తెలిపారు. జైపూర్ పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ సందర్శించారు.

కోటపల్లి మండలంలో సీపీ పర్యటన

కోటపల్లి, మే 13 : మండలంలో 33 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ సరళిని రామగుండం సీపీ శ్రీనివాస్‌తో పాటు చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్ పర్యవేక్షించారు.

ఓటేసిన రాజారం గ్రామస్తులు..

'మా గ్రామానికి రోడ్డేస్తేనే ఓటేస్తాం' అని పార్టమెంట్ ఎన్నికలను బహిష్కరించిన కోటపల్లి మండలంలోని రాజారం గ్రామస్తులు ఓటేశారు. ఇటీవల అదనపు కలెక్టర్ మోతీలాల్, ఏసీపీ వెంకటేశ్వర్లు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. గ్రామంలో 78 శాతం పోలింగ్ శాతం నమోదైందని గ్రామ పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రమాదేవి, అధికారులు తెలిపారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, మే 13: చెన్నూర్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని 190వ పోలింగ్ కేంద్రంలో 105 సంవత్సరాల వృద్ధుడు రేవెల్లి పోచం వీల్ చైర్‌లో వచ్చి ఓటేశాడు. పోలింగ్ సమయం ముగియగానే గేట్లు మూసి వేయడంతో ఓటర్లు వెనుదిరిగారు.

ఓటేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, ప్రముఖులు..

రామకృష్ణాపూర్, మే 13: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 35 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. క్యాతనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, ఆయన సతీమణి రాణి అలేఖ్య ఓటేశారు. అనంతరం పోలింగ్ సరళిని పరిశీలించారు. పెద్దపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, భార్య, కుమార్తెతో వచ్చి క్యాతనపల్లి మున్సిపాలిటీలోని క్రిస్ట్ ఉన్నత పాఠశాలలో ఓటేశారు.

మందమర్రి మండలంలో..

మందమర్రి/మందమర్రి రూరల్ మే 13: మందమర్రి మండలంలో 90 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. జబర్దస్త్ వెంకీ భార్య వైష్ణవితో కలిసి సింగరేణి పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

బెల్లంపల్లిలో 70.53 పోలింగ్ నమోదు

బెల్లంపల్లి, మే 13: బెల్లంపల్లి నియోజకవర్గంలో 70.53 పోలింగ్ శాతం నమోదైనట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ తెలిపారు. బజార్ ఏరియా పాఠశాల పట్టణంలోని బజార్ ఏరియా పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను రామగుండం సీపీ శ్రీనివాస్ సందర్శించారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ అష్జలొద్దీన్ తదితరులు ఉన్నారు.

కన్నెపల్లి, భీమిని మండలాల్లో..

కన్నెపల్లి, మే 13 : కన్నెపల్లి మండలంలో 80 శాతం, భీమినిలో 79 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. భీమిని మండలంలోని చిన్న తిమ్మాపూర్ ఓటర్లు గ్రామంలో పోలింగ్ కేంద్రం లేకపోవడంతో తంగళ్లపల్లికి మూడు కిలోమీటర్ల నడిచి వచ్చారు.

తాండూర్‌లో..

తాండూర్, మే 13 : మండలంలో 37 కేంద్రాల్లో 27209 మంది ఓటర్లకు గాను 18797 మంది(69.09 శాతం) ఓటు వేశారు. కొన్ని పోలింగ్ బూత్‌లో ఈవీఎంలు మొరాయించాయి. పలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, ప్రజాప్రతినిధులు, సీనీ గేయ రచయిత తైదాల బాపు ఓటేశారు. సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో అదనపు ఎస్ఐ చంద్ర మిస్త్రీ, మాదారం ఎస్ఐ గొల్లపల్లి అనూష బందోబస్తు నిర్వహించారు.

సెల్‌ఫోన్లను అనుమతించని అధికారులు

కాసిపేట, మే 13 : కాసిపేట మండలంలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. కొన్ని చోట్ల పలువురు అతి ఉత్సాహంతో ఫోన్‌ను తీసుకొని తమ ఓటు వేసే విధానాన్ని చిత్రీకరించే చర్యలను చేపట్టగా అధికారులు ముందుగానే పసిగట్టి సెల్‌ఫోన్లను లాక్కొని నిలవరించారు. ఎక్కడ కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవాపూర్, ధర్మారావుపేట, సోమగూడెం, తదితర గ్రామాల పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సరళిని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. దేవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, నాయకులు మచ్చ అశోక్, మచ్చ అనిల్, కైలాస్, హైదర్, ధర్మరావుపేటలో ఏనుగు మంజులారెడ్డి, సుధాకర్ రెడ్డి, బాషవేణి కొమురయ్య, సోమగూడెంలో వెల్ది శ్రావణ్, చింతల భీమయ్య, రెడ్డి కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఓటేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నెన్నెల, మే 13: జెండావెంకటాపూర్ పోలింగ్ కేంద్రంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్ఐ ప్రదీప్ ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు.

బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లిరూరల్, మే 13: మండలంలో బుదాకుర్తు గ్రామ పరిధిలోని కాసిరెడ్డిపల్లిలో పోలింగ్ ఆలస్యంగా జరిగింది. చాకేపల్లి, చంద్రవెల్లి, బుదాకలన్, తాళ్లగురిజాల అంకుశం, కన్నాల, సోమగూడెం, ఆకెనపల్లి, శివలింగాపూర్, బుచ్చయ్యపల్లి ,పాతబెల్లంపల్లి గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేంద్రాలను బెల్లంపల్లిరూరల్ సీఐ సయ్యద్ అష్జలొద్దీన్, తాళ్లగురిజాల ఎస్ఐ జీ నరేశ్ పర్యవేక్షించారు.

వేమనపల్లిలో 72 శాతం పోలింగ్..

వేమనపల్లి, మే 13 : మండలంలో మొత్తం 22 పోలింగ్ కేంద్రాల్లో 14984 మంది ఓటర్లకు గాను 10,809 మంది ఓటేశారు. 72 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ రమేశ్ తెలిపారు.

రామకృష్ణాపూర్ : కార్యకర్తలు, ఓటర్లతో మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్

లక్షెట్టిపేట : వెంకట్రావుపేటలో క్యూలైన్‌ను పర్యవేక్షిస్తున్న సీఐ

కాసిపేట : సోమగూడెంలో వృద్ధురాలిని తీసుకువస్తున్న కార్యదర్శి రాజలింగు, సిబ్బంది

మంచిర్యాలలోని కార్మెల్ స్కూల్‌లో ఓటువేసిన ఎమ్మెల్యే పీఎస్ఆర్ దంపతులు

చెన్నూర్ : బారులు తీరిన ఓటర్లు

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

సిర్పూర్: 91827 77671, 91827 77677

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ టౌన్, మే 13: ఆసిఫాబాద్ నియోజకవర్గంలో లోకసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 4 గంటలకు పోలింగ్ కేంద్రాల గేట్లు మూసినప్పటికి లోపల ఉన్న ఓటర్ల ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 67.21 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎస్పీ సురేశ్ కుమార్ తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి తిర్యాణి మండలం చింతలమాదార మందగూడ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తిర్యాణి మండలం లక్ష్మిపూర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి ఓటేశారు. జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఎస్పీ సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

రెబ్బెనలో..

రెబ్బెన, మే 13 : రెబ్బెన మండలంలో మొత్తం 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఒక కేంద్రానికి నలుగురు సిబ్బందిని కేటాయించారు. గోలేటి పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సురేశ్‌కుమార్ పరిశీలించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు రెబ్బెన పోలింగ్ కేంద్రం సందర్శించారు. బీఆర్ఎస్ నాయకులను పోలింగ్ సరళి అడిగి తెలుసుకున్నారు. రెబ్బెన సీఐ చిట్టిబాబు ఆధ్వర్యంలో పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

కెరమెరి మండలంలో..

కెరమెరి, మే 13: మండలంలోని కొన్ని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గంటసేపు ఆలస్యం జరిగింది. ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, సీఐ రమేశ్ ఎన్నికలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. కెరమెరి ఎస్ఐ విజయ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కెరమెరి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సదయ్య

ఆసిఫాబాద్‌టౌన్: ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

సిర్పూర్(టీ) : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ రాజీవ్ కుమార్ సక్సేనా...

లింగాపూర్ మండలంలో

లింగాపూర్,మే 13 : మండలంలో మొత్తం10369 ఓటర్లు ఉండగా 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 7720 మంది ఓటుహక్కును వినియోగించుకోగా 74శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

కాగజ్‌నగర్ పట్టణంలో...

కాగజ్‌నగర్, మే 13: కాగజ్‌నగర్ మున్సిపాలిటీతో పాటు సిర్పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 2,29,101 మంది ఓటర్లు ఉండగా 1,63,887 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 68.14 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సతీమణి రమాదేవి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగజనగర్ మండలంలోని చారిగాం రోడ్డులో నివాసం ఉంటున్నా జాకీర్ పాషా దివ్యాంగుడు పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కాలితో తమ ఓటేశాడు. అదనపు కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి దీపక్ తివారీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, సీఐ శంకరయ్య పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిర్పూర్(టీ)లో..

సిర్పూర్(టీ), మే 13 : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ రాజీవ్ కుమార్ సక్సేనా పరిశీలించారు.123, 128 పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది ఓటర్లతో అతిగా ప్రవర్తించడంతో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పోలింగ్ కేంద్రాలను కౌటల సీఐ సాదిక్ పాషా, సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ పరిశీలించారు. మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల పోలింగ్ కేంద్రంలో నిజామాబాద్ న్యాయమూర్తి చైతన్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దుర్గం భాస్కర్ తమ ఓటేశారు.

కౌటాలలో..

కౌటాల, మే 13: మండల వ్యాప్తంగా 72శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో ఎస్ఐ మధుకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో పాటు తలోడి, తాటిపల్లి, గుడ్లబోరి, తదితర గ్రామాల్లో సమయం దాటిపోవడంతో ఓటర్లు తమ ఓటు వినియోగించుకోలేకపోయారు.

చింతలమానేపల్లి మండలంలో..

చింతలమానేపల్లి, మే 13 : బాలాజీ అనుకోడలోని 197 బూత్‌లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియడంతో ఆలస్యంగా వచ్చిన ఓటర్లను అనుమతించక పోవడంతో నిరాశతో వెనుదిరిగారు. కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బెజ్జూర్ మండలంలో..

బెజ్జూర్, మే 13 : మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం 219లో కేంద్ర భవనం స్లాబ్ పెచ్చులు పోలింగ్ సిబ్బంది మార సాయికృష్ణ తలపై, ఎడమ భుజంపై పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. అక్కడే ఉన్న ఏఎన్ఎం మేఘన సిబ్బందికి వెంటనే ప్రథమ చికిత్స అందించారు. తర్వాత పోలింగ్ సిబ్బంది మళ్లీ పెచ్చులు పడకుండా అదే కేంద్రంలో టేబుళ్లను దిశమార్చి పోలింగ్‌ను కొనసాగించారు.

పెంచికలపేట్ మండలంలో..

పెంచికలపేట్, మే 13 : మండలంలో 70 శాతం పోలింగ్ జరిగినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఎస్ఐ కొమురయ్య ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

76 శాతం పోలింగ్ నమోదు

దహెగాం, మే 13 : మండలంలో 76 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఐదు రూట్లతో పాటు 172 మంది సిబ్బంది, 60 మంది పోలీసులు విధులు నిర్వహించారు.

జైనూర్ మండలంలో..

జైనూర్, మే 13: మండలంలో 60 శాతం పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జైనూర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సురేశ్ కుమార్ సందర్శించారు. ఎన్నికల నిర్వహణపై ఆరాతీశారు.

కాగజ్‌నగర్ : ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు

లింగాపూర్: పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

దహెగాం: క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లు

కౌటాల : విజయనగరంలో ఓటు వేసేందుకు వేచి ఉన్న ఓటర్లు

రెబ్బెన: బారులు తీరిన మహిళా ఓటర్లు

బెజ్జూర్: కుశ్నపల్లిలో లైన్‌లో కూర్చున్న మహిళలు

సింగరేణి

కోల్‌బెల్ట్ ఏరియాలో ప్రశాంతంగా పోలింగ్

తాళ్లపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

శ్రీరాంపూర్, మే 13 : కోల్‌బెల్ట్ శ్రీరాంపూర్ ఏరియాలోని సింగాపూర్, తాళ్లపల్లి గ్రామాల పరిధిలోని 32 కేంద్రాల్లో ప్రజలు వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. శ్రీరాంపూర్ సీఐ మోహన్, ఎస్ఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. హైదరాబాద్, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు స్వగ్రామానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొందరు యువకుల ఓట్లు గల్లంతవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. 9వార్డులో మాజీ నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. శ్రీరాంపూర్ కాలనీ బూత్‌లో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు కే సురేందర్‌రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సందర్శించారు.

టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం

పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

సీసీసీ నస్పూర్, మే 13: నస్పూర్ మున్సిపాలిటీలోని పోలింగ్ కేంద్రాల సమీపంలో టీబీజీకేఎస్ నాయకులు పెట్టం లక్ష్మణ్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని బీఆర్ఎస్ అభ్యర్థి కోసం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి రమేశ్, పానుగంటి సత్తయ్య, గడ్డం మహిపాల్ రెడ్డి, అన్వేశ్‌రెడ్డి, పొగాకు రమేశ్, బానోత్ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రజలంతా సహకరించారు

- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

బాలుర పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ

మంచిర్యాల ఏసీసీ /కోటపల్లి, మే 13 : ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహించేలా ప్రజలంతా సహకరించారని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ నియోజకవర్గం లోని మూవోయిస్టు ప్రభావిత ప్రాంతం కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పంగిడి సోమారంలో, చెన్నూర్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో, బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ను సందర్శించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సెల్ ఫోన్ సిగ్నల్ లేని చోట్ల శాటిలైట్ ఫోన్‌ను ఉపయోగించినట్లు తెలిపారు. ప్రాణహిత నది పరీవాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్‌ల వద్ద డ్రోన్ కెమెరాతో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. సీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎంపీడీవో భూమయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు.

'నవోదయ'లో వంద శాతం ఉత్తీర్ణత

కాగజ్‌నగర్, మే 13: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలోని సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 75 డిస్టింక్షన్ సాధించగా, ఇద్దరు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్